
www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 12 జనవరి 2024

# సినిమా సంక్రాంతి

## ఈ సారి పాన్ ఇండియా సినిమాలు ఎక్కువే










# సినిమా సంక్రాంతి

## ఈ సారి పాన్ ఇండియా సినిమాలూ ఎక్కువే

**కొత్త ఏడాది.. తొలి పండుగ.. అందులోనూ సినీ ఇండస్ట్రీకి కలిసి వచ్చే సంక్రాంతికి సినిమాలు రెడీ అయ్యాయి. ప్రతి సంక్రాంతికి బాక్స్ ఆఫీస్ వద్ద తెలుగు సినిమాల హడావిడి ఎక్కువగానే ఉంటుంది. చిన్న హీరో, పెద్ద హీరో అని తేడా లేకుండా అందరూ తమ సినిమాని సంక్రాంతి బరిలోనే దింపడానికి ప్లాన్ చేస్తూ ఉంటారు. ఈ సంక్రాంతి సందర్భంగా కూడా బోలెడు సినిమాలు విడుదల కి సిద్ధం అవుతున్నాయి. ఈసారి ఏకంగా అరడజను సినిమాలు విడుదలకి రెడీగా ఉన్నాయి.**

సినిమా ఇండస్ట్రీలో సంక్రాంతి అంటేనే సినిమాల సీజన్. ప్రతి ఏడాది జనవరి రెండవ వారంలో ఎక్కువ సినిమాలు విడుదలవుతూ ఉంటాయి. దాదావు అందరూ నిర్మాతలు పండగ సమయంలో తమ సినిమాని విడుదల చేయడానికి ట్రై చేస్తూ ఉంటారు.

మొదటిగా సంక్రాంతి బరిలో దిగనున్న సినిమా మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో నటిస్తున్న గుంటూరు కారం. జనవరి 12న ఈ సినిమా భారీ అంచనాల మధ్య విడుదల కాబోతోంది.

ఇక, పెద్ద హీరోల విషయం పక్కన పెడితే.. ఆసక్తికరంగా చిన్న హీరో తేజ సజ్జ కూడా తన హను మ్యాన్ సినిమాని అదే తేదీకి విడుదల చేయబోతున్నారు. ఇప్పటికే ఈ సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయి. చిన్న సినిమా, చిన్న హీరో అయినప్పటికీ.. పెద్ద సినిమా మాదిరిగా అంచనాలు వస్తున్నాయి. అంతేకాకుండా విడుదల తేదీలో ఎటువంటి మార్పు లేదని భీష్మించుకొని మరి కూర్చున్నారు. అటు జనవరి 13న విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్ అనే సినిమాతో ప్రేక్షకులు ముందుకు రాబోతున్నారు. అదే రోజు సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్ సైంధవ్ కూడా విడుదల కాబోతోంది. మాస్ మహారాజా రవితేజ హీరోగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో విడుదల కాబోతున్న ఈగల్ సినిమా కూడా జనవరి 13 నే రిలీజ్ కాబోతోంది. ఇక జనవరి 14 లేదా 15 తేదీల్లో కింగ్ నాగార్జున కూడా నా సామి రంగా సినిమాతో సంక్రాంతి బరిలోకి దిగబోతున్నారు. ఈ నేపథ్యంలో అసలు రెండు తెలుగు రాష్ట్రాలు ఆరు సినిమాలకు థియేటర్లను అందించగలమా లేదా అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. అన్నీ సినిమాలకి మంచి టాక్ వచ్చినా కూడా కచ్చితంగా కలెక్షన్ల విషయంలో తేడాలు వస్తాయి. ఇక యావరేజ్ లేదా ఫ్లాప్ టాక్ వస్తే మాత్రం రెండు మూడు రోజుల్లో సినిమా సింగిల్ స్క్రీన్ ల నుంచి కూడా వెళ్ళిపోతుంది. పైగా తక్కువ సమయంలో ఆరు సినిమాలు చూడటానికి ప్రేక్షకులు కూడా అంతగా ఆసక్తి చూపించరు. వీటిల్లో చాలా వరకు సినిమాలకి టాక్ ను బట్టే కలెక్షన్లు వస్తాయి. ఒకే వారంలో ఏకంగా ఆరు సినిమాలు చూసేవారు చాలా తక్కువ మంది ఉంటారు. అయినా ఎవరూ వెనక్కి తగ్గడం లేదు.






### ఈ ఏడాది ముద్దుగుమ్మల షాక్

2024 సంక్రాంతి సినిమాలు ఓవైపు ఉంటే.. టాలీవుడ్లో పేరు తెచ్చుకున్న ముగ్గురు ముద్దుగుమ్మలు తీసుకున్న నిర్ణయం ఫ్యాన్స్కు ఇంట్రెస్టింగ్ మారింది. సాధారణంగా సినిమా ఇండస్ట్రీ అంటే ముందుగా స్టార్ హీరోలనే ఎక్కువగా గుర్తు పెట్టుకుంటూ ఉంటారు. స్టార్ హీరోల పరంగానే మార్కెట్ బాగా వస్తుంది అని మేకర్స్ కి లాభాలు వస్తాయనేది అభిప్రాయం. అయితే వాటిని తప్పు అంటూ ప్రూవ్ చేస్తున్నారు కొందరు హీరోయిన్స్. అలాంటి వారిలో ఈ ఏడాది హీరోయిన్స్ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు ఇండస్ట్రీలో వైరల్ గా మారింది.

హీరోలతో సంబంధం లేకుండా కేవలం లేడీ ఓరియంటెడ్ సినిమాలతోనే హిట్ కొట్టేందుకు ట్రై చేస్తున్నారు. పూజ హెగ్డే లేటెస్ట్ గా ఓ బోల్డ్ వెబ్ సిరీస్ కి సైన్ చేసిన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో హెగ్డే బోల్డ్ పాత్ర చేయబోతుంది.

కీర్తి సురేష్ కూడా లేడీ ఓరియంటెడ్ పాత్రలకే ఎక్కువగా ఇంట్రెస్ట్ చూపిస్తుంది. ఈ మధ్య కాలంలో కీర్తి సురేష్ హిట్ కొట్టిందే లేదు. అంతేకాదు బోల్డ్ గా నటించడానికి కూడా ఒప్పేసుకుందని ఇండస్ట్రీలో టాక్. ఇక, రష్మిక మందన్నా సైతం ది గర్ల్ ఫ్రెండ్, రెయిన్‌బో సినిమాలతో ఫిమేల్ ఓరియంటెడ్ సినిమాల్లో నటిస్తుంది. సమంత ముందు నుండి కూడా నాకు హీరోలతో పని లేదు అంటూ కేవలం ఆమె లేడీ ఓరియెంటెడ్ ఉన్న పాత్రలనే చూస్ చేసుకుంటూ వస్తుంది. అలా ఈ ముద్దుగుమ్మలు మాకు హీరోలతో అవసరం లేదు అంటూ మేకర్స్ కు దిమ్మతిరిగే షాక్ ఇస్తున్నారు.



### పాన్ ఇండియా సినిమాలు

2024లో టాలీవుడ్ నుంచి దాదావు డజన్కు పైగా పాన్ ఇండియా చిత్రాలు ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమైపోయాయి. అందులో స్టార్ హీరోల చిత్రాలు చాలా ఉన్నాయి. అయితే ఈ పాన్ ఇండియా చిత్రాలను స్ట్రాంగ్ అండ్ వీక్ అంటూ రెండు క్యాటగిరీలుగు విభజిస్తున్నారు కొంతమంది సినీ విశ్లేషకులు. కొన్ని చిత్రాలు బలంగా పాన్ ఇండియా రేంజ్లో హిట్ కొట్టేవిలా కనిపిస్తుండగా.. మరికొన్ని చిత్రాలు ఇండియా వైడ్గా హిట్ అందుకోవాలంటే గట్టి సవాల్నే ఎదుర్కోవాలని చెబుతున్నారు. ఈ సంక్రాంతికి రానున్న ప్రశాంత్ వర్మ మైథాలాజికల్ హనుమాన్ చిత్రంతో పాన్ ఇండియా సినిమాల రిలీజ్ మొదలు కానున్నాయి. ఇప్పటికే ప్రచార చిత్రాలతో వచ్చిన రెస్పాన్స్ కారణంగా ఈ చిత్రం హిందీ బెల్ట్లో మంచి హిట్ అందుకుంటుందని బలంగా నమ్ముతున్నారు. మరో కార్తికేయ 2 లేదా కాంతార రేంజ్లో హిట్ అందుకుంటుందని ఆశిస్తున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప 2, యంగ్ టైగర్ ఎన్టీఆర్ దేవర, రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ 2, ప్రభాస్ కల్కి ఈ చిత్రాలన్నీ వచ్చే ఏడాది కచ్చితంగా ఊహించని రేంజ్లో భారీ రేంజ్లో సక్సెస్ అందుకుంటాయని ఆశిస్తున్నారు. ఎందుకంటే ఈ చిత్రాల్లో ఉన్న కాంబినేషన్స్, స్టోరీ లైన్స్, బడ్జెట్స్.. తదితర అంశాలన్నీ కలిపి ఈ రేంజ్ ఎక్స్‌పెక్టేషన్స్ క్రియేట్ చేశాయి.

మిగతా 3వ పేజీలో...

2వ పేజీ తరువాయి... అయితే వెంకటేష్ సైంధవ్, పూరి జగన్నాథ్ డబుల్ ఇస్మార్ట్, నిఖిల్ స్వయంభు, అడివి శేష్ గూఢచారి 2, నాగచైతన్య సాయిపల్లవి సినిమా, విజయ్ దేవర కొండ వీడీ 12, ప్రభాస్ -మారుతి చిత్రం, పవన్ కల్యాణ్ ఓజీ, హరిహర వీరమల్లు.. పాన్ ఇండియా రేంజ్లో తెరకెక్కినప్పటికీ.. ఇండియా వైడ్గా భారీ విజయాన్ని అందుకోవడం కష్టమేనని అంటున్నారు. ఈ చిత్రాలకు మంచి బజ్ ఉన్నప్పటికీ.. తెలుగు వరకు మాత్రమే వీటి హవా ఉంటుం దని, పాన్ ఇండియా రేంజ్లో అంటే పెద్ద సవాల్ అనే చెబుతున్నారు. అయినప్పటికీ వీటిలో నిఖిల్ స్వయంభు, అడివి శేష్ గూఢాచారి 2కు మాత్రం పాన్ ఇండియా రేంజ్లో భారీ సక్సెస్ను అందుకునే అవకాశం ఉండొచ్చని అని అభిప్రాయపడుతున్నారు.



### బాలీవుడ్ హంగామా

గత ఏడాదిలో బాలీవుడ్ నుంచి వచ్చిన పఠాన్, జవాన్, యానిమల్ వంటి కొన్ని బడా సినిమాలు పెద్ద విజయాలనే సొంతం చేసుకున్నాయి. ఈ ఇయర్ బాలీవుడ్ నుంచి సౌత్ లో కూడా రిలీజ్ కాబోయే చిత్రాలు సిద్ధమవుతున్నాయి.

### సింగం ఎగైన్

బాలీవుడ్ కాప్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా తెరకెక్కుతున్న సినిమా సింగం ఎగైన్. ఇప్పటికే ఈ యూనివర్స్ లో సింగం1, సింగం2, సింబా, సూర్యవంశీ సినిమాలు ఆడియన్స్ ముందుకు వచ్చాయి. ఈ చిత్రాలు అన్ని మంచి విజయాలనే అందుకున్నాయి. దీంతో ఇప్పుడు సింగం ఎగైన్ పై భారీ అంచనాలే క్రియేట్ అయ్యాయి. ఈ చిత్రంలో అజయ్ దేవగన్ తో పాటు సింబాగా రణవీర్, లేడీ సింగంగా దీపికా పదుకొనె కనిపించబోతున్నారు. ఈ చిత్రం కేవలం హిందీలోనే రిలీజ్ కాబోతుందని చెబుతున్నారు.

### ఫైటర్

బాలీవుడ్ డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో హృతిక్, దీపికా పదుకొనె, అనిల్ కపూర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న ఫైటర్ మూవీని జనవరి 25న రిలీజ్ చేయబోతున్నారు. గతంలో సిద్ధార్థ్ ఆనంద్, హృతిక్ కాంబినేషన్ లో తెరకెక్కిన బ్యాంగ్ బ్యాంగ్, వార్ చిత్రాలను తెలుగులో డబ్ చేసి రిలీజ్ చేశారు. ఈక్రమంలోనే ఫైటర్ ని కూడా తెలుగు రిలీజ్ చేయనున్నారు.






### బడే మియాన్ చోటే మియాన్

అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న యాక్షన్ కామెడీ ఎంటర్టైనర్ చిత్రం బడే మియాన్ చోటే మియాన్. ఈ చిత్రం ఏప్రిల్ లో రిలీజ్ కి సిద్ధమవుతుంది. కేవలం హిందీలో మాత్రమే ఈ మూవీ రిలీజ్ కాబోతుంది.

### జిగ్రా

పెళ్లి తరువాత కొంచెం బ్రేక్ తీసుకున్న అలియా భట్.. జిగ్రా అనే లేడీ ఓరియంటెడ్ సినిమాతో ఆడియన్స్ ముందుకు తీసుకు రాబోతున్నారు. సోదరుడి కోసం పోరాడే ఓ సోదరి కథతో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఆర్ఆర్ఆర్, బ్రహ్మాస్త్రతో తెలుగులో కూడా అలియా మంచి ఫేమ్ ని సంపాదించుకోవడంతో.. ఈ చిత్రాన్ని ఇక్కడ కూడా రిలీజ్ చేసే అవకాశం ఉంది. ఈ చిత్రాన్ని 2024 సెప్టెంబర్ 27న రిలీజ్ చేస్తామంటూ ప్రకటించారు.

### వెల్కమ్ టు ది జంగిల్



అక్షయ్ కుమార్ ఈ ఏడాది రెండు సినిమాలతో ఆడియన్స్ ముందుకు రాబోతున్నారు. వెల్కమ్ టు ది జంగిల్ అనే అడ్వెంచర్ కామెడీ ఎంటర్టైనర్ చిత్రం ఈ ఏడాదే రాబోతుంది. ఇది హిందీలో మాత్రమే రిలీజ్ కానుంది

### ది క్రూ, దో పట్టి

టబు, కరీనా కపూర్, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న ది క్రూ, కాజోల్ మెయిన్ లీడ్ లో రూపొందుతున్న దో పట్టి సినిమాలు కూడా ఈ ఏడాదే రిలీజ్ కాబోతున్నాయి. ఆడియన్స్ లో ఈ సినిమాలు పై కూడా మంచి క్రేజ్ ఉంది. ఇవి హిందీలోనే రిలీజ్ కాబోతుంది.

### బయోపిక్స్

దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయిగా పంకజ్ త్రిపాఠి నటిస్తున్న బయోపిక్ ఇందిరా గాంధీ పాత్రలో కంగనా రనౌత్ నటిస్తున్న ది ఎమర్జెన్సీ బయోపిక్ ఈ ఏడాదే రిలీజ్ కాబోతుంది. ఈ రెండిటిలో ది ఎమర్జెన్సీ మాత్రమే తెలుగులో రిలీజ్ కానుందని తెలుస్తుంది.

# బిగ్‌బాస్ మాటున మరో రచ్చ... తెరపైకి చీటింగ్

బిగ్ బాస్ తెలుగు ఏడో సీజన్ ముగిసిన సంగతి తెలిసిందే. ఈ సీజన్ కూడా ఆ షో ఫ్యాన్స్ ని బాగానే ఎంటర్ టైన్ చేసింది! అదే సమయంలో బిగ్ బాస్ ఏడో సీజన్ లో పెద్ద ఎత్తున వివాదాలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. గ్రాండ్ ఫినాలే అనంతరం అన్నపూర్ణ స్టూడియో ఎదుట, అన్నపూర్ణ స్టూడియో బ్యాక్ సైడ్ ఉండే కృూఎష్ణానగర్ బస్టాప్ వద్ద జరిగిన రచ్చ ఎలాంటి పరిస్థితులకు దారితీసిందనేది తెలిసిందే. ఇందులో భాగంగా గ్రాండ్ ఫినాలే అనంతరం కొందరు ఆకతాయిల రచ్చ రచ్చ చేయడం.. పలు ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలను ధ్వంసం చేయడం చేశారు. ఈ సమయంలో... ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న పోలీసులు బిగ్ బాస్ విజేత పల్లవి ప్రశాంత్ పై కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేశారు. అనంతరం బెయిల్ పై బయటకు వచ్చాడు. ఇలా సీజన్ నడుస్తున్నప్పటికంటే.. ముగిసిన అనంతరం వార్తల్లో బలంగా నానింది ఈ బిగ్ బాస్ ఏడో సీజన్! ఆ సంగతి అలా ఉంటే... ప్రధాన మీడియాల్లో వస్తున్న కథనాల ప్రకారం... బిగ్ బాస్ పేరుతో చీటింగ్ వ్యవహారం ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. తనను బిగ్ బాస్ లోకి పంపిస్తామంటూ డబ్బులు తీసుకుని మోసం చేశారంటూ యాంకర్ స్వప్న చౌదరి తెరపైకి వచ్చారని తెలుస్తుంది. దీంతో ఈ విషయం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అవుతోంది. వివరాళ్లోకి వెళ్తే... ఖమ్మం జిల్లాకు చెందిన స్వప్నా చౌదరి అలియాస్ స్వప్న.. యాంకర్ గా, ఈవెంట్ ఆర్గనైజర్ గా టాలీవుడ్ లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. మిస్టరీ, నమస్తే సేట్ జీ అనే సినిమాల్లోనూ నటించింది. అయితే బిగ్ బాస్ సీజన్ 1 ప్రారంభమైనప్పటి నుంచి ఈ సెలబ్రిటీ గేం షోకి ఆమె వెళ్లాలనుకుంటుందంట.

ఈ ఈ నేపథ్యంలో బిగ్ బాస్ తెలుగు ఏడో సీజన్ లోకి కంటెస్టెంట్ గా పంపిస్తానని చెప్పి ఒక వ్యక్తి రూ. 2.50 లక్షలు తీసుకున్నాడని ఆమె ఒక వీడియో రిలీజ్ చేసిందని తెలుస్తుంది. ఇందులో భాగంగా... తనకు బిగ్ బాస్ కి వెళ్లడం అంటే చాలా ఇష్టమని, నిద్రపోతున్న సమయంలోనూ బిగ్ బాస్ లో ఉన్నట్లు ఊహించుకుంటానని, బిగ్ బాస్ సీజన్ 1 నుంచి అన్నీ సీజన్లు ఎంతో ఇష్టంగా చూస్తున్నానని తెలిపారు. ఈ సమ యంలో బిగ్ బాస్ సీజన్ 7 సమ యంలోనూ తనను కంటెస్టెంట్ గా పంపిస్తానని చెప్పి తమ్మలి రాజు అనే వ్యక్తి తన దగ్గర రూ. 2.50 లక్షలు తీసుకున్నాడని ఆమె తెలిపారు. ఆ డబ్బుతో ఫొటో షూట్ కోసం మరో పాతిక వేలు తీసుకున్నాడని.. ఆ సమయంలో తనకొక అగ్రిమెంట్ కూడా రాసిచ్చాడని ఆమె తెలిపారు. అయితే చివరి క్షణం వరకు పంపిస్తానని చెప్పి నన్ను మోసం చేస్తూ వచ్చాడని.. బిగ్ బాస్ కు పంపించలేకపోతే డిసెంబర్ లో డబ్బు తిరిగిచ్చేస్తానని చెప్పాడని.. అయితే ఇప్పుడు మాత్రం సరిగా స్పందించడం లేదని చెబుతూ ఆమె ఆవేదన వ్యక్తి చేసింది! దీంతో బిగ్ బాస్ మరో సారి హాట్ టాపిక్ గా మారింది!




# సంక్రాంతి సినిమా టికెట్ రేట్లు ఏ స్టేట్‌లో ఎంతంటే?

తెలుగు రాష్ట్రాల్లో పెద్ద పండుగ, ఈ ఏడాది సంక్రాంతికి నాలుగు సినిమాలు థియేటర్లలోకి వస్తున్నాయి. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వం వహించిన 'గుంటూరు కారం' మీద భారీ అంచనాలు ఉన్నాయి. కింగ్ అక్కినేని నాగార్జున 'నా సామి రంగ', విక్టరీ వెంకటేష్ 'సైంధవ్', యంగ్ హీరో తేజ సజ్జ 'హనుమాన్' సినిమాలు సైతం ప్రేక్షకుల్ని దృష్టిలో పడ్డాయి. సింగిల్ స్క్రీన్స్, మల్టీప్లెక్స్... నాలుగు సినిమాలకు టికెట్ రేట్స్ ఎలా ఉన్నాయి? ఏ స్టేట్లో ఎంత రేట్ ఉంది? అనేది చూస్తే...









'గుంటూరు కారం' రేటు యమా ఘాటు!: 'గుంటూరు కారం' సినిమాకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు టికెట్ రేటు పెంచుకునే వెసులుబాటు ఇచ్చాయి. ఈ నెల 12 నుంచి 18వ తేదీ వరకు సింగిల్ స్క్రీన్లలో రూ. 65, మల్టీప్లెక్స్ స్క్రీన్లలో రూ. 100 పెంచుకోవచ్చని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. ఏపీ ప్రభుత్వం టికెట్ రేటు మీద రూ. 50 పెంచుకోవచ్చని ఉత్తర్వులు ఇచ్చింది.
ఇప్పుడు తెలంగాణ, హైదరాబాద్ మల్టీప్లెక్స్ స్క్రీన్లలో 'గుంటూరు కారం' టికెట్ రేటు 410 రూపాయలు. థియేటర్ దగ్గరకు వెళ్లకుండా బుక్ మై షోలో టికెట్ తీసుకుంటే... వాళ్ల ఫీజుతో కలిసి 450 రూపాయలు. సింగిల్ స్క్రీన్లలో హయ్యస్ట్ టికెట్ రేటు 250 రూపాయలు. బాల్కనీ కాకుండా సెకండ్ క్లాస్, థర్డ్ క్లాస్ (నెల టికెట్) అయితే రూ. 175, రూ. 100 ఉన్నాయి. థియేటర్, ఏరియాను బట్టి ఆ రేట్లు మారుతున్నాయి. ఏపీలోని సింగిల్ స్క్రీన్లలో హయ్యస్ట్ టికెట్ రేటు రూ. 200. ఇక... మల్టీప్లెక్స్ స్క్రీన్లలో రూ. 230 రేట్లకు టికెట్స్ అమ్ముతున్నారు.
గుంటూరు తర్వాత జోరుగా 'హనుమాన్' బుకింగ్స్!'గుంటూరు కారం' తర్వాత అడ్వాన్స్ బుకింగ్స్లో ఆ స్థాయిలో జోరు, హుషారు చూపిస్తున్న సినిమా 'హనుమాన్'. ఇవాళ (గురువారం, జనవరి 11) సాయంత్రం నుంచి పెయిడ్ ప్రీమియర్ షోలు వేస్తున్నారు. ఎన్ని షోస్ ఓపెన్ చేస్తే అన్ని షోస్ హౌస్ఫుల్స్ అవుతున్నాయి. ఈ సినిమా టికెట్ రేట్స్ విషయానికి వస్తే... ఏపీలో మల్టీప్లెక్సుల్లో రూ. 177, సింగిల్ స్క్రీన్లలో 100 నుంచి 175 రూపాయల వరకు టికెట్స్ విక్రయిస్తున్నాయి.
'నా సామి రంగ' 'సైంధవ్' టికెట్ రేట్స్ ఎంతంటే?: సంక్రాంతి పండక్కి ఫ్యామిలీ అంతా కలిసి సినిమాకు వెళ్లాలని, అదీ తక్కువ బడ్జెట్లో చుడాలని అనుకుంటే... 'నా సామి రంగ', 'సైంధవ్' మంచి ఆప్షన్స్. సీనియర్ హీరోల సినిమాలకు టికెట్ రేట్స్ రీజనబుల్గా ఉన్నాయి.
విక్టరీ వెంకటేష్ 75వ సినిమా 'సైంధవ్' అడ్వాన్స్ బుకింగ్స్ కూడా బావున్నాయి. ఈ సినిమాకు తెలంగాణలోని సింగిల్ స్క్రీన్లలో హయ్యస్ట్ టికెట్ రేటు రూ. 175. లోయస్ట్ అంటే థియేటర్, ఏరియా బట్టి మారుతుంది. కొన్ని థియేటర్లలో రూ. 50కి కూడా టికెట్స్ దొరుకుతున్నాయి. మల్టీప్లెక్సుల్లో టికెట్ రేటు రూ. 295. ఏపీలో ఇంకా అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ కాలేదు.
: 'నా సామి రంగ' విషయానికి వస్తే... తెలంగాణలోని మల్టీప్లెక్సుల్లో టికెట్ రేటు రూ. 295. ఆన్ లైన్ బుకింగ్ అయితే... యాప్ చార్జీలు అదనం. రిక్లైనర్ సీట్లకు రూ. 350 పెట్టాలి. సింగిల్ స్క్రీన్లలో అయితే హయ్యస్ట్ టికెట్ రేటు రూ. 175. థియేటర్, ఏరియా బట్టి సెకండ్ క్లాస్, థర్డ్ క్లాస్ రేట్స్ మారుతున్నాయి. ఏపీలో ఈ సినిమా బుకింగ్స్ కూడా ఓపెన్ కాలేదు.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 12 జనవరి 2024

# ఈ వారం ఓటీటీ, థియేటర్ రిలీజ్‌లు








## సంక్రాంతి ఓటీటీ సినిమాల జాతర

ఈ వారం ఓటీటీ ప్రేక్షకులకు మంచి సినిమా వినోదం అందనుంది. శుక్రవారం ఒక్కరోజునే సౌత్ ఇండియా నుంచి పెద్ద స్టార్లు నటించిన నాలుగైదు పెద్ద సినిమాలు, వెబ్ సిరీస్‌లు ప్రేక్షకులను అలరించడానికి డిజిటల్ స్ట్రీమింగ్‌కు వస్తున్నాయి. ఇవన్నీ ప్రతీ ఒక్కరూ మిస్సవకుండా తప్పనిసరిగా చూసి ఎంజాయ్ చేయవచ్చు.

ఈ వారం సంక్రాంతి సందర్భంగా తెలుగు ప్రేక్షకుల ముందుకు గుంటూరు కారం, నా సామి రంగ, సైంధవ్ మరియు హనుమాన్ సినిమాలు రాబోతున్న విషయం తెల్సిందే. వాటితో పాటు రెండు తమిళ సినిమాలను కూడా ఈ వారంలోనే తెలుగులో డబ్ చేసి విడుదల చేయబోతున్నారు.








మొత్తానికి ఈ వారం థియేట్రికల్ రిలీజ్ లు చాలానే ఉన్నాయి. ప్రతి వారం మాదిరిగానే ఈ వారం కూడా థియేట్రికల్ రిలీజ్ సినిమాలకు ఏమాత్రం తగ్గకుండా ఓటీటీ సినిమాలు మరియు సిరీస్ లు రాబోతున్నాయి. ఈ వారం ఏకంగా 29 సినిమాలు, సిరీస్ లు ఓటీటీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. అందులో కొన్ని పెద్ద తెలుగు సినిమాలు కూడా ఉన్నాయి. – ఫ్యామిలీ కిల్లర్ జాలీ 30 దేశాల ట్రెండింగ్ ఓటీటీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న అవ్వబోతున్నాయి. నెట్ ఫ్లిక్స్ లో ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమా జనవరి 12న స్ట్రీమింగ్ అవ్వబోతుంది. జీ5 లో అజయ్ గాడు సినిమా సంక్రాంతి సందర్భంగా స్ట్రీమింగ్




ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్, కిల్లర్ సూప్, అజయ్ గాడు, ద లెజెండ్ ఆఫ్ హనుమాన్, ఉస్తాద్ టాక్ షో ఈ వారం స్ట్రీమింగ్ కి రెడీగా ఉన్నాయి. నేటి నుంచే సిరీస్ లు మరియు సినిమాల స్ట్రీమింగ్ మొదలు అవ్వబోతుంది. ఇవే కాకుండా పలు వెబ్ సిరీస్ లు మరియు సినిమాలు ఆయా ఓటీటీ ల్లో ప్రేక్షకులకు వినోదాన్ని అందించబోతున్నాయి. ఇంగ్లీష్ వెబ్ సిరీస్ తో పాటు ఇతర విదేశీ భాషల సినిమాలు, వెబ్ సిరీస్ లు ఇండియన్ ఓటీటీ ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేస్తున్నాయి. ఈ వారం కూడా మొత్తం 29 సినిమాలు, సిరీస్ లు ఓటీటీ ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ సంక్రాంతికి కచ్చితంగా వినోదాల విందు ఖాయం.


# పాత సినిమా పేర్లతో కొత్తగా వచ్చిన మూవీస్ ఏంటో తెలుసా?














వీకెండ్ వచ్చేసింది. కాబట్టి ఎక్కడలేని బద్ధకమంతా ఒంట్లోకి వచ్చేస్తుంటుంది. ఇలాంటి టైమ్ లో ఓపిక ఉంటే థియేటర్ కి వెళ్ళి సినిమా చూడటం, లేదంటే ఓటీటీల్లో సిరీస్ చూసేయడం చేస్తుంటారు. అయితే ఈ వీకెండ్ ని తెలుగులోని పాత సినిమాలను చూడండి. మీకు సరికొత్త అనుభవం కలుగుతుంది. ఎలాంటి సినిమాలతో స్టార్ట్ చేయాలో తెలియకపోతే ఇక్కడ చూడండి. పాతాళ భైరవి (1951): పాత సినిమాలను చూడాలనుకుంటే జానపద సినిమాలతో మొదలు పెడితే ఆసక్తిగా ఉంటుంది. జానపద సినిమాల్లో పాతాళ భైరవి ప్రత్యేకతే వేరు. తోటరాముడిగా ఎన్టీఆర్, నేపాల మాంత్రికుడిగా ఎస్వీ రంగారావుల నటన నభూతో నభవిష్యత్. ఈ చిత్రానికి పింగళి నాగేంద్రరావు కథ అందించగా, కేవీ రెడ్డి దర్శకత్వం వహించారు.

తెలుగులో క్లాసిక్స్ గా పేరు తెచ్చుకున్న సినిమాలు మాయా బజార్ (1957): తెలుగు సినిమా చరిత్రకు మకుటం వంటి చిత్రరాజంగా ఎప్పటికీ ఉండిపోతుంది మాయాబజార్ చిత్రం. కంప్యూటర్ గ్రాఫిక్స్ లేని సమయంలో కూడా మాయాబజార్ లో గ్రాఫిక్స్ కనిపిస్తాయి. ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వర రావు, సావిత్రి ప్రధాన పాత్రల్లో కనిపిస్తారు. కీలుగుర్రం (1949): అక్కినేని నాగేశ్వర రావు, అంజలీ దేవి నటించిన ఈ సినిమా, మంచి అనుభూతిని అందిస్తుంది. తెలుగు నుండి తమిళంలోకి అనువాదమైన మొట్టమొదటి తెలుగు చిత్రంగా గుర్తింపు పొందింది. అవే కళ్ళు (1967): తెలుగులో తెరకెక్కిన థ్రిల్లర్ చిత్రం ఇది. సూపర్ స్టార్ కృష్ణ, కాంచన హీరోహీరోయిన్లుగా కనిపించారు. ఏసీ తిరులోక చందర్ దర్శకత్వం వహించారు.

# రిపీటెడ్‌గా వచ్చి రికార్డులు కొట్టాయి

వచ్చిన సినిమా కథలు తీసుకొని.. రాబోయే సినిమాలకు కథలు రాస్తుంటాను ఈ డైలాగ్ శుభాకాంక్షలు చిత్రంలోది. కామెడీగా అన్నా.. సినీ ఇండస్ట్రీలో అది రెగ్యులర్ ఫార్ములానే! కానీ, గతంలో వచ్చిన సినిమాలు అచ్చంగా అలాగే మళ్లీ ప్రాణం పోసుకోవడమే కొత్త వింత! వీటిలో కొన్ని అప్పట్లో రీమేక్ అయినవీ ఉన్నాయి. కాలానుగుణంగా కథనాలు మార్చుకున్నవీ ఉన్నాయి. ఏదైతేనేం ఆ పాత మధురాలు నూతనత్వాన్ని సంతరించుకొని ప్రేక్షకులను అలరించాయి. తాజాగా చిరంజీవి నటిస్తున్న బోళా శంకర్ కూడా రీమేక్ మూవీకి ఎక్కువ, రిపీట్ సినిమాకు తక్కువ అనిపించుకుంటున్నది. 2015లో వచ్చిన తమిళ సినిమా వేదాళం ఈ చిత్రానికి మాతృక. అయితే ఓటీటీలో, యూ ట్యూబ్ ద్వారా వేదాళం మనకూ దగ్గరైంది. ఆ కారణంగా బోళా శంకర్ వన్స్మోర్ అంటూ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నది. ఇంతకు ముందు తెలుగు తెరపై ఇలా రిపీటెడ్గా వచ్చి రికార్డులు సృష్టించిన చిత్రాల సంగతులు ఇవి..




### దేవదాసు మళ్లీ పుట్టాడు

తొలితరం దర్శక దిగ్గజం వేదాంతం రాఘవయ్య దత్త పుత్రుడు దేవదాసు. బెంగాలీ రచయిత శరత్చంద్ర నవల దేవదాసు ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది. అప్పటికే బెంగాలీ, హిందీ భాషల్లో పలుమార్లు విడుదలైంది. అయితే మూలకథలో పెద్దగా మార్పులు లేకుండా అచ్చంగా తెలుగు నేటివిటీతో అక్కినేని నాగేశ్వరరావు హీరోగా 1953లో విడుదలైన దేవదాసు ఓ సంచలనం. ఎస్వీఆర్, సీఎస్సార్, సావిత్రి వంటి హేమాహేమీలు మన దేవదాసును వెండితెర వజ్రపు తునకగా మలిచారు. సీఆర్ సుబ్బరామన్ సంగీతంలో ఓలలాడిన సముద్రాల సీనియర్ సాహిత్యం నేటికీ ప్రేక్షకుల హృదయాల్లో ఉప్పొంగుతూనే ఉంది. ఈ చిత్రం విడుదలైన 21 ఏండ్లకు 1974లో కృష్ణ హీరోగా దేవదాసు మరోసారి తెలుగువారిని పలకరించాడు. విజయ నిర్మల దర్శకత్వం వహించిన ఈ సినిమా పాత దేవదాసు అభిమానులకు రుచించలేదు. ఫ్లాప్టాక్ తెచ్చుకున్న కొత్త దేవదాసు కృష్ణ కెరీర్లో ప్రయోగాత్మక చిత్రంగా మిగిలిపోయింది.

### నర్తనశాలలో విరాటపర్వం

టాలీవుడ్ చరిత్రలో చిత్రరాజాలుగా పేర్కొనే వాటిలో ఒకటి 1963లో వచ్చిన నర్తనశాల. కమలాకర కామేశ్వరరావు దర్శకత్వం వహించిన ఈ సినిమాకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు! బృహన్నలగా ఎన్టీఆర్, కీచకుడిగా ఎస్వీఆర్, ఉత్తర కుమారుడిగా రేలంగి నటన నర్తనశాలను ఆపాత మధురంగా నిలిపింది. అంతేకాదు ఎస్వీఆర్ జకార్తా ఫిల్మ్ ఫెస్టివల్లో ఉత్తమ నటుడి పురస్కారాన్ని కూడా అందుకున్నారు. సలలిత రాగ సుధారస సారం.., జననీ శివకామిని.., ఎవరి కోసం ఈ మందహాసం.., నరవరా ఓ కురువరా.., సఖియా వివరించవే.., దరికి రాబోకు రాబోకు రాజా.. తదితర గీతాలు ఎవర్గ్రీన్ లిస్టో చోటు దక్కించుకు న్నాయి. ఈ చిత్రం విడుదలైన పదహారేండ్లకు ఇదే కథతో శ్రీమద్విరాటపర్వం నిర్మించాడు ఎన్టీఆర్. దర్శకత్వ బాధ్యతలతో పాటు కృష్ణుడు, కీచ కుడు, దుర్యోధనుడు, అర్జునుడు, బృహ న్నలగా ఐదు పాత్రలు పోషించి ఎన్టీఆర్ రికార్డు సృష్టించాడు. సినిమా జయాపజయాల సంగతి అటుంచితే ఎన్టీఆర్ టేకింగ్కు మంచి మార్కులు పడ్డాయి.

### పక్కింటి అమ్మాయిలు ఇద్దరు

ఒకే టైటిల్, ఒకే కథతో తెలుగువారిని పలకరించిన చిత్రం పక్కింటి అమ్మాయి. 1953లో సి.పుల్లయ్య దర్శకత్వంలో రేలంగి, అంజలీదేవి, నేపథ్య గాయకుడు ఏఎమ్ రాజా ప్రధాన తారాగణంగా ఈ సినిమా విడుదలైంది. 1952లో రిలీజైన బెంగాలీ చిత్రం పెషర్ బరీ దీనికి మాతృక. రేలంగి పక్కింటి అమ్మాయి అప్పట్లో పెద్దగా ఆదరణకు నోచుకోలేదు. మళ్లీ 1981లో కె.వాసు దర్శకత్వంలో జయ సుధ పక్కింటి అమ్మాయిగా మరోసారి పలకరించింది. ఆమెకు జోడీగా చంద్ర మోహన్ నటించాడు. నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, సంగీత దర్శకుడు చక్రవర్తి కీలక పాత్రలు పోషించారు. సంగీత పరంగానూ ఈ సినిమా మంచి విజయాన్ని సాధించింది. పక్కింటి అమ్మాయి.. పరువాల పాపాయి.., చిలకా పలుకవే.. ఆ కిటికీ తెరువవే.. వంటి పాటలను ఆల్ ఇండియా రేడియోలో ఇప్పటికీ శ్రోతలు కోరుతుంటారు. 1968లో సునీల్దత్, సైరా బాను, కిషోర్ కుమార్, మెహమూద్ ప్రధాన తారాగణంగా తెరకెక్కిన పడోసన్ కథ కూడా ఇదే!

### తెలుగు డాన్స్...

అమితాబ్ను బాలీవుడ్ బిగ్ బీగా నిలబెట్టిన సినిమాల్లో ఒకటి డాన్. 1978లో విడుదలైన ఈ సినిమా ఓ సంచలనం. దీనికి రీమేక్గా 1979లో తెలుగులో యుగంధర్ చిత్రం విడుదలైంది. కలెక్షన్ల వర్షం కురిపించింది. ఎన్టీఆర్ ద్విపాత్రాభినయంతో ప్రేక్షకులను మెప్పించాడు. తర్వాత 30 ఏండ్లకు 2009లో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన బిల్లా హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఇదే సమయంలో బాలీవుడ్ పాత డాన్ సినిమా కథతో షారుఖ్ ఖాన్ హీరోగా డాన్, దీనికి సీక్వెల్గా డాన్-2 ప్రేక్షకులను మెప్పించాయి.

### రెండు పుష్కరాల తర్వాత..

దర్శకుడు కె.వాసు, హీరో చంద్రమోహన్ కాంబోలో 1980లో వచ్చిన మంచి చిత్రం గోపాలరావు గారి అమ్మాయి. రావు గోపాలరావు, నాగభూషణం, జయసుధ, షావుకారు జానకి కీలక పాత్రలు పోషించారు. పాటలు కూడా పసందుగా ఉండటంతో సినిమా హిట్ టాక్ తెచ్చుకుంది. రెండు పుష్కరాల తర్వాత దాదాపు ఇదే కథతో 2004లో అదే కె.వాసు దర్శకత్వంలో ఇంట్లో శ్రీమతి వీధిలో కుమారి చిత్రం విడుదలైంది. శ్రీకాంత్, ప్రభుదేవ, ఆర్తి చాబ్రియా, ప్రకాశ్రాజ్ ప్రధాన తారాగణంగా వచ్చిన ఈ చిత్రం ఓ మోస్తరు వసూళ్లు సాధించింది.

**బాలీవుడ్లో నయా ట్రెండ్...** బాలీవుడ్లో రిపీట్ మూవీ ట్రెండ్ ఎప్పట్నుంచో ఉన్నదే! దేవదాసు మొదలుకొని షోలే వరకు ఎన్నో సినిమాలు మళ్లీమళ్లీ ప్రేక్షకులను పలకరించాయి. 1970 ప్రాంతంలో బాలీవుడ్లో సంచలన విజయం సాధించిన అమితాబ్ హీరోగా నటించిన మిలీ, రాజేష్ఖన్నా హీరోగా వచ్చిన బావర్చి, సంజీవ్కుమార్ నటించిన కోశిష్ సినిమాలు ప్రస్తుతం పునర్నిర్మాణ దశలో ఉన్నాయి. ఎన్సీ సిప్పీ బ్యానర్పై వచ్చిన ఈ సినిమాలను జాదూగర్, సమీర్రాజ్ సిప్పీ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

# హనుమాన్ ప్రేక్షకులని అద్భుతంగా అలరిస్తుంది



క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హను-మాన్'. తేజ సజ్జ కథానాయకుడిగా నటించిన ఈ మాగ్నమ్ ఓపస్ టీజర్, పాటలు, ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో గ్లోబల్ లెవల్ లో క్రేజ్ సంపాదించుకుంది. ప్రైమ్షో ఎంటర్టైన్మెంట్పై కె నిరంజన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. హను-మాన్ సంక్రాంతి కానుకగా జనవరి 12 ప్రపంచవ్యాప్తంగా చాలా గ్రాండ్ గా విడుదలౌతుంది. ఈ నేపధ్యంలో హను-మాన్ లో కీలక పాత్ర పోషించిన ప్రముఖ నటి వరలక్ష్మీ శరత్కుమార్ విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు.

**దర్శకుడు ప్రశాంత్ వర్మ హను-మాన్ కథ, మీ పాత్ర గురించి చెప్పినవుడు ఎలా అనిపించింది ? ఇందులో మీ పాత్ర ఎలా ఉండబోతుంది ?**

ప్రశాంత్ వర్మ గారు ఈ కథ చెప్పినవుడు చాలా నచ్చింది. తప్పకుండా చేయాలనే ఫీలింగ్ కలిగింది. ఇందులో తేజకి అక్క పాత్రలో కనిపిస్తాను. బ్రదర్, సిస్టర్ మధ్య వుండే సరదా సన్నివేశాలు మంచి వినోదాన్ని పంచుతాయి. చాలా క్యూట్ గా వుంటాయి. ప్రేక్షకులు చాలా బాగా కనెక్ట్ అవుతారు. ఇది సూపర్ హీరో ఫిల్మ్. ఇందులో తేజ సూపర్ హీరో. నేను కూడా ఒక యాక్షన్ సీక్వెన్స్ చేశాను. అది ట్రైలర్ లో చూసే వుంటారు. ఒక మాస్ హీరోకి ఉన్నంత ఎలివేషన్ వుండే యాక్షన్ సీక్వెన్స్ అది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. దర్శకుడు ఎంత అద్భుతంగా కథ చెప్పారో అంత అద్భుతంగా సినిమా తీశారు. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ఈ చిత్రం ఇంత పెద్ద స్కేల్ లో గ్రాండ్ గా రావడం చాలా ఆనందంగా వుంది. ఆడియన్స్ నుంచి చాలా పాజిటివ్ ఎనర్జీ వస్తోంది. తేజ, ప్రశాంత్, నిర్మాత ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. తప్పకుండా ఈ చిత్రం అద్భుతంగా అలరిస్తుందని ఆశిస్తున్నాను.

**షూటింగ్ సమయంలో తేజ, దర్శకుడు ప్రశాంత్ కు మీరేమైనా ఇన్పుట్స్ ఇచ్చారు?**

ప్రశాంత్ చాలా ఫోకస్‌గా వుంటారు. తనకేం కావాలో పూర్తి క్లారిటీ తనలో వుంటుంది. తేజ, ప్రశాంత్ మధ్య మంచి సింక్ వుంది. పైగా ప్రశాంత్ ఒక్క టేక్ లో ఓకే చెప్పే డైరెక్టర్ కాదు (నవ్వుతూ) తను అనుకున్నది వచ్చే వరకూ రాజీపడరు. అయితే ఏదైనా బెటర్ మెంట్‌కి ఉపయోగపడు తుందంటే ఇన్ పుట్ తీసుకుంటారు.

**మీరు పెద్ద స్టార్స్,పెద్ద బడ్జెట్ లు సినిమాలు చేశారు.. హనుమాన్ చేసినప్పుడు ఎలా అనిపించింది?**

నిజానికి నాకు ఎలాంటి తేడా కనిపించలేదు. తొలి రోజు సెట్ లో అడుగుపెట్టినప్పుడు .. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన సెట్స్ వున్నాయి. అప్పుడే సినిమా క్వాలిటీ అర్థమైయింది. ఇది పెద్ద బడ్జెట్ సినిమాలానే తీస్తున్నారనిపించింది.

**ప్రైమ్షో ఎంటర్టైన్మెంట్ లో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

నిర్మాత నిరంజన్ రెడ్డి గారికి హ్యాట్సప్ చెప్పాలి. హను మాన్ ని చాలా అద్భుతంగా నిర్మించారు. దర్శకుడి విజన్ ని అర్ధం చేసుకునే నిర్మాత నిరంజన్ గారు.

**వీరసింహారెడ్డి, క్రాక్, కోటబొమ్మాలి పీఎస్ చిత్రలలో మీరు చేసిన పాత్రలకు గ్రే షేడ్ వుంటుంది. హనుమాన్ లో పాజిటివ్ పాత్రలా అనిపిస్తోంది. ప్రేక్షకులు ఏ విధంగా రిసీవ్ చేసుకుంటారని భావిస్తున్నారు?**

ప్రేక్షకులు ఖచ్చితంగా ఇష్టపడతారు. నేను ఒక సినిమా చేస్తున్నానంటే అందులో ఏదో కొత్తదనం వుటుందనే పేరు వచ్చింది. ఆ పేరుని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తాను. హను-మాన్ లో చేస్తున్న అంజమ్మ పాత్ర కూడా భిన్నంగా వుంటుంది.

**హీరోయిన్ పాత్రలపై ఎక్కువగా ద్రుష్టి పెట్టకపోవడానికి కారణం ?**

నటనలో ఎప్పుడూ హీరోయిన్, సైడ్ క్యారెక్టర్ అని చూడను. మొదటి నుంచి ఈ అలవాటు లేదు. వీరసింహారెడ్డి గురించి మాట్లాడినప్పుడు ప్రేక్షకులకు నా పాత్ర గుర్తుకు వస్తుంది. అది నాకు ముఖ్యం. కథలో నా పాత్రకు ప్రాధాన్యత ఉందా లేదా అనేదే చూసుకుంటాను. కొంతమందికి నా పేరు తెలీదు. వాళ్ళు నన్ను జయమ్మ, భానుమతి అని పిలుస్తారు. ఇదే నాకు అసలైన అవార్డ్.



**ప్రీరిలీజ్ ఈవెంట్ లో చిరంజీవి గారు మీ వర్క్ ని అభినందించడం ఎలా అనిపించింది ?**

చిరంజీవిగారు నన్ను అభినందించడం చాలా గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. ఇన్నాళ్ళు పడిన కష్టానికి ఒక అవార్డ్ లా అనిపించింది. ఆయనకు కృతజ్ఞతలు తెలువుతూ మెసేజ్ చేశాను.

**డ్రీమ్ రోల్స్ చేయాలనే ప్లాన్ ఏమైనా ఉందా ?**

నేను ప్లాన్ చేయడం ఆపేశాను. నేను ప్లాన్ చేసినట్లుగా ఏదీ జరగలేదు (నవ్వుతూ). జీవితంలో జరగాల్సింది జరిగిపోతుంది.

**బాలీవుడ్‌కి వెళ్ళే ఆలోచనలు ఉన్నాయా ?**

నేను ఎప్పుడూ భాష గురించి ఆలోచించలేదు. ఎక్కడ మంచి రోల్ దొరికితే అది చేస్తాను. హిందీలో కొన్ని అవకాశాలు వచ్చాయి. కానీ పాత్రలు అంత ఆసక్తికరంగా అనిపించలేదు.

**నాన్నగారు మీ చిత్రాలు చూస్తారా ?**

నా ప్రతి సినిమా చూస్తారు. కోటబొమ్మాలిలో నా పాత్ర ఆయనకి చాలా నచ్చింది.

**కొత్త ప్రాజెక్ట్స్ గురించి ?**

సుదీప్ గారి మ్యాక్స్ సినిమా చేస్తున్నాను. ధనుష్యా50 లో చేస్తున్నాను. ఇంకొన్ని ప్రాజెక్ట్స్ జరుగుతున్నాయి.

**ఆల్ ది బెస్ట్**

థాంక్స్

# సంక్రాంతి సినిమాలు జనాల ఫోకస్ ఎటువైపు..

సంక్రాంతి బరిలో తెలుగు నుంచి నాలుగు సినిమాలు ప్రేక్షకుల ముందుకి వస్తున్నాయి. ఈ సినిమాలన్నీ వేటికవే ప్రత్యేకమైనవి కావడం విశేషం. ఈ నాలుగింటిలో ఒక్క గుంటూరు కారం మూవీ మాత్రమే పెద్ద సినిమా కావడం విశేషం. బడ్జెట్ పరంగా, బిజినెస్ పరంగా కూడా గుంటూరు కారం టాప్ లో ఉంది. ఈ సినిమా ఏకంగా 134 కోట్ల షేర్ టార్గెట్‌తో థియేటర్స్ లోకి వస్తోంది. ఈ సినిమాలలో జోనర్ పరంగా చూసుకుంటే అన్ని ఫ్యామిలీ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యే సినిమాలుగానే ఉన్నాయి. ఒక్క నా సామి రంగా మాత్రమే యూత్ అండ్ మాస్ టచ్ తో వస్తోంది. గుంటూరు కారం మూవీ ఫ్యామిలీ ఎమోషన్స్ చుట్టూ కనెక్ట్ అయ్యి ఉండే యూత్ ఫుల్ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ గా రాబోతోంది.

జనవరి 12న ఈ చిత్రం థియేటర్స్ లో సందడి చేయబోతోంది. బ్యూటీ ఇక హనుమాన్ ఫిక్షనల్ కథాంశంతో ఫాంటసీ మిక్స్ చేసిన మూవీగా తెరకెక్కింది. కిడ్స్ అండ్ మాస్ ఆడియన్స్ కి ఈ మూవీ భాగా కనెక్ట్ అవుతుంది. అలాగే హనుమాన్ ని బిలీవ్ చేసే ఫ్యామిలీ ఆడియన్స్ కి కూడా ఈ మూవీ రీచ్ అవ్వొచ్చు. ఏ స్థాయిలో ఈ చిత్రం ఎంటర్టైన్ చేస్తుందనేది తెలియాల్సి ఉంది. ఇక విక్టరీ వెంకటేష్ సైంధవ్ యాక్షన్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ తో పాటుగా ఫ్యామిలీ టచ్ ఉన్న కథగా ఉండబోతోంది. ముఖ్యంగా తండ్రి కూతుళ్ళ ఎమోషన్ చుట్టూ ఈ మూవీ తిరుగుతుంది. విక్టరీ వెంకటేష్ అంటే ఫ్యామిలీ ఆడియన్స్ ఎక్కువగా కనెక్ట్ అవుతూ ఉంటారు. అయితే సైంధవ్ సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్న కూడా అంతకుమించి వైలెన్స్ ఎక్కువగా ఉంది. మరి శైలేష్ కొలను ఏ విధంగా ఆడియన్స్ ని థియేటర్స్ కి రప్పించే మ్యాజిక్ మూవీలో చేసాడనేది తెలియాల్సి ఉంది. ఇలా సంక్రాంతి సినిమాలు అన్ని కూడా దేనికదే ప్రత్యేకంగా ఉన్న కామన్ పాయింట్ ఫ్యామిలీ ఆడియన్స్‌కి కనెక్ట్ అయ్యే ఎలిమెంట్స్ తోనే మూడు సినిమాలు రాబోతున్నాయి. ఎంటర్టైన్మెంట్ అండ్ యాక్షన్ కోరుకునేవారికి నాలుగు సినిమాలలో అవి పుష్కలంగా దొరకబోతున్నాయి.




## కోలీవుడ్ పొంగల్ ఫైట్

సంక్రాంతికి టాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గరే కాదు కోలీవుడ్ లోనూ గట్టి పోటీ నెలకొంది. తెలుగులో చూసుకుంటే నాలుగు సినిమాలు పోటీకి దిగితే తమిళంలో రెండు సినిమాల మధ్య బాక్సాఫీస్ ఫైట్ జరగనుంది. ఈసారి సంక్రాంతికి ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' శివ కార్తికేయన్ 'అయలాన్' సినిమాలు విడుదలవుతున్నాయి. ఈ రెండు సినిమాలు అరవ ఆడియన్స్ కి సరికొత్త సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. ఈ రెండు సినిమాలు డిఫరెంట్ జోనర్ లో రూపొందినవే. ఇందులో ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా వస్తుంటే శివ కార్తికేయన్ 'అయలాన్' సైన్స్ ఫిక్షన్ మూవీగా రాబోతోంది. ఈ రెండు సినిమాల్లోనూ రెండు బలమైన మెసేజ్లు ఉన్నాయి. ఇప్పటికే ఈ రెండు సినిమాల ట్రైలర్స్ కి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. శివ కార్తికేయన్ గత కొంతకాలంగా కోలీవుడ్లో డిఫరెంట్ జోనర్ సినిమాలు చేస్తూ ఆడియన్స్ ని ఆకట్టుకుంటున్నాడు. గుంటూరు కారం దెబ్బ అదుర్స్ గత ఏడాది 'మావీరన్' తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ కోలీవుడ్ హీరో ఈసారి సైఫై మూవీ తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. అతను నటించిన 'డాక్టర్' నుంచి మొన్న వచ్చిన 'మావీరన్' వరకు అన్ని సరికొత్త సబ్జెక్టుతో తెరకెక్కినవే. ఈ సినిమాలతో కోలీవుడ్ లోనే కాకుండా తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రేక్షకులను అలరించి ఇక్కడ కూడా మంచి మార్కెట్ ఏర్పరచుకున్నాడు. ఇక ధనుష్ విషయానికి వస్తే.. కొన్నాళ్లుగా స్క్రిప్ట్ సెలక్షన్లో తడబడుతున్నాడు. ఈమధ్య తెలుగులో చేసిన స్ట్రైట్ మూవీ 'సార్' తప్పితే అంతకుముందు నటించిన జగమే తంతిరమ్, మారన్ వంటి సినిమాలు ప్రేక్షకులను ఏమాత్రం ఆకట్టుకోలేకపోయాయి. ఈ సినిమాలు కాస్త ధనుష్ క్రెడిబిలిటీని తగ్గించాయి. ధనుష్ ఎంత టాలెంటెడ్ యాక్టరో తెలిసిందే. యాక్టింగ్ స్కోప్ ఉన్న సినిమా పడితే ఎలా ఉంటుందో ఇప్పటికే కర్ణన్, అసురన్ వంటి సినిమాలు ద్వారా చూసాం. ఇక కెప్టెన్ మిల్లర్ ప్రమోషనల్ కంటెంట్ చూస్తే ఈసారి ధనుష్ తన యాక్టింగ్ తో మ్యాజిక్ చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. కోలీవుడ్ లో ఈసారి ధనుష్, శివ కార్తికేయన్ లాంటి టైర్-2 హీరోస్ మధ్య గట్టి పోటీ జరగబోతోంది. మరి కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఈ రెండు సినిమాలు ఎలాంటి రిజల్ట్ ని అందుకుంటాయో చూడాలి.






# సంక్రాంతి ఫైట్ హీరోల మధ్యే కాదు..!

సంక్రాంతికి సినిమాల పండుగ షురూ అవబోతుంది. స్టార్ సినిమాలు చిన్న సినిమాలు ఇలా అన్నీ టార్గెట్ గా వస్తున్న ఈ సంక్రాంతి సీజన్ బాక్సాఫీస్ కళకళలాడబోతుంది. ఈసారి సంక్రాంతికి ముగ్గురు స్టార్స్ తమ సినిమాలతో పోటీ పడుతుండగా ఒక చిన్న సినిమా ఈ ఫైట్ లో నిలుస్తుంది. మహేష్ గుంటూరు కారం, వెంకటేష్ సైంధవ్, నాగార్జున నా సామిరంగ తో పాటుగా హనుమాన్ సినిమా కూడా రేసులో దిగుతుంది. అయితే సంక్రాంతి అంటే స్టార్స్ మధ్య ఫైట్ అనే అనుకుంటారు కానీ ఈ సంక్రాంతికి స్టార్స్ తో పాటుగా ఒక స్టార్ డైరెక్టర్ ఇద్దరు టాలెంటెడ్ డైరెక్టర్ ఒక డెబటెంట్ డైరెక్టర్ మధ్య ఫైట్ అని చెప్పుకోవచ్చు. స్టార్ డైరెక్టర్ త్రివిక్రం శ్రీనివాస్.. మాటల మాంత్రికుడిగా ఆయన తన పెన్ పవర్ తో హిట్లు కొడుతూ వస్తున్నారు. మహేష్ లాంటి స్టార్ హీరోతో త్రివిక్రం శ్రీనివాస్ డైరెక్షన్ లో సినిమా అంటే అంచనాలు ఏ రేంజ్ లో ఉంటాయో తెలిసిందే. ఆ అంచనాలకు తగినట్టుగానే త్రివిక్రం కథ కథనాలు ఉంటాయని తెలుస్తుంది.



గుంటూరు కారం తో మరోసారి త్రివిక్రం తన స్టామినా ప్రూవ్ చేయాలని చూస్తున్నారు. వెంకటేష్ సైంధవ్ తో వస్తున్నాడు రెండు సినిమాల అనుభవం ఉన్న డైరెక్టర్ శైలేష్ కొలను. హిట్ ఫ్రాంచైజ్ లతో హిట్ అందుకుని తన ప్రతిభ చాటిన శైలేష్ ఈసారి స్టార్ హీరోతో సైంధవ్ అంటూ వస్తున్నాడు. మంచి ఎమోషనల్ కంటెంట్ న్యూ ఏజ్ యాక్షన్ మూవీగా సైంధవ్ వస్తుంది. ఈ సినిమా ప్రచార చిత్రాలు కూడా సినిమాపై భారీ హైప్ తీసుకొచ్చాయి. హిట్ 1, 2 సినిమాలతో సక్సెస్ అందుకున్న శైలేష్ సైంధవ్ తో హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నాడు. ఇదే వరుసలో అ!, కల్కి, జాంబీ రెడ్డి సినిమాలతో డైరెక్టర్ గా తన టాలెంట్ చాటిన ప్రశాంత్ వర్మ ఈసారి ఫస్ట్ ఇండియన్ సూపర్ హీరో మూవీ హనుమాన్ తో సత్తా చాటాలని వస్తున్నాడు. చిన్న సినిమాగా మొదలైన ఈ మూవీ ప్రచార చిత్రాలతో వచ్చిన హైప్ తో భారీ క్రేజ్ తెచ్చుకుంది. సంక్రాంతికి రాబోతున్న స్టార్ సినిమాలకు ధీటుగా హనుమాన్ మీద కూడా సూపర్ క్రేజ్ ఏర్పడింది. – ఆర్ఆర్ఆర్ రికార్డ్ బ్రేక్.. గుంటూరు కారం దెబ్బ అదుర్స్ కింగ్ నాగార్జున కొరియోగ్రాఫర్ గా ఉన్న విజయ్ బిన్నిని డైరెక్టర్ గా పరిచయం చేస్తూ చేసిన సినిమా నా సామిరంగ. ఈ సినిమాతో విజయ్ బిన్ని తన డైరెక్షన్ టాలెంట్ చూపించాలని చూస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్ కూడా ఇంప్రెస్ చేసింది. దర్శకుడిగా తొలి ప్రయత్నం విజయ్ బిన్నికి ఎలాంటి ఫలితాన్ని అందిస్తుందో చూడాలి. సంక్రాంతి ఫైట్ లో హీరోలతో పాటుగా డైరెక్టర్స్ మధ్య ఫైట్ కూడా ఆసక్తికరంగా మారింది. ఈ పోటీలో విజేతగా నిలిచేది ఎవరన్నది సినిమాల ఫలితాలను బట్టి తెలుస్తుంది. అయితే అన్ని సినిమాల ప్రచార చిత్రాలు ప్రమోషన్స్ మాత్రం అదరగొట్టేస్తున్నాయి. మరి ఫైట్ లో డైరెక్టర్స్ లో ఎవరు విక్టరీ సాధిస్తారన్నది చూడాలి.

## విక్రమ్‌కి యాక్టింగ్ రాదు..దేవయాని భర్త



తాజాగా విక్రమ్ పై రాజకుమారన్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. 'చేయి విరగగొట్టిన ట్లుగా.. కాలు విరగగొట్టి నట్లుగా, ఒక కన్ను కప్పినట్లుగా నటించడం నిజమైన నటన కాదు. విక్రమ్ కి యాక్టింగ్ రాదు అనేసిన దేవయాని భర్త! చియాన్ విక్రమ్ ఎంత గొప్ప నటుడు అన్నది చెప్పాల్సిన పనిలేదు. దేశం మెచ్చిన నటుల్లో విక్రమ్ ఒకరు. ఎలాంటి పాత్రలోనైనా ఒదిగిపోయే నటుడు. విభిన్న పాత్రలకు పెట్టింది పేరుగా విక్రమ్ ఖ్యాతికెక్కారు. విశ్వనటుడు కమల్ హాసన్..రజనీకాంత్ తర్వాత అంతటి దిగ్గజాల సరసన స్థానం ఎవరిదంటే? కచ్చితంగా విక్రమ్ పేరు సూచిస్తారు. అలాంటి నటుడపై నటి దేవయానిభర్త..దర్శకుడు రాజకుమారన్ సంచలన వ్యాఖ్యలు చేసారు. అయితే రాజ్ కుమారన్ కూడా విక్రమ్ ని ఓ సినిమాతో డైరెక్ట్ చేసాడు. ఆ సినిమానే విన్నుకుం మన్నుకుమ్'. అందులో దేవయానికి కూడా నటించింది. తాజాగా విక్రమ్ పై రాజకుమారన్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. 'చేయి విరగగొట్టినట్లుగా.. కాలు విరగగొ ట్టినట్లుగా, ఒక కన్ను కప్పినట్లుగా నటించడం నిజమైన నటన కాదు. మంచి నటుడు అలాంటి వాటిపై ఆధారపడ కుండా భావోద్వేగాలను వ్యక్తపరచాలి. ముఖ్యంగా క్లోజప్ షాట్ల సమయంలో విక్రమ్ అలాంటి నటనను సవ్యంగా కూడా చేయలేడు. అందుకే విక్రమ్ గొప్ప నటుడని నేను అనుకోను. అతను కమల్ హాసన్ లేదా రజనీకాంత్ ను అనుకరిస్తాడు. అంతే కాదు ఎలా నటించాలో? అతనికి తెలియదు. విక్రమ్ ఏదైనా భిన్నంగా ప్రయత్నించినట్లయితే అతను తన రూపాన్ని మార్చుకుంటాడు. మీసాలు పెంచడం..గుండు గీయించుకోవడం ఇలా ఆహార్యాల పరంగా మార్పులు చేసి నటనని మ్యానేజ్ చేస్తాడు తప్ప అతని మనసులోతుల్లో నుంచి నటన రాదు' అని అన్నారు. రికార్డ్ బ్రేక్.. గుంటూరు కారం దెబ్బ అదుర్స్ అలాగే క్లోజ్-అప్ షాట్లలో.. ఎలాంటి ప్రత్యేక మేకప్ లేదా విజువల్ ఎఫెక్ట్స్ లేకుండా, విక్రమ్ నమ్మశక్యం కాని ప్రదర్శనలు ఇవ్వలేడు. మేకప్ – స్పెషల్ ఎఫెక్ట్స్ లేకుండా విక్రమ్ ఆకట్టుకోలేకపోయాడని విమర్శిం చారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట హాట్ టాపిక్ గా మారాయి. విక్రమ్ ని అంతా గొప్ప నటుడిగా కీర్తిస్తున్న సమయంలో రాజకుమారన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం విక్రమ్ అభిమానుల్లో ఆగ్రహానికి గురిచేసినట్లు అయింది.

## తమన్ మౌనమేల...

క్రిక్ మూవీతో సోలో మ్యూజిక్ డైరెక్టర్ మారారు ఎస్ ఎస్ తమన్. పలు టాలీవుడ్ సినిమాలకు అద్భుతమైన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించి పాపులర్ అయ్యారు. తెలుగులో దాదాపుగా టాప్ హీరోలందరి సినిమాలకు సంగీతం అందించారు. గతేడాది ఐదారు సినిమాలకు మ్యూజిక్ అందించిన తమన్ చేతిలో ప్రస్తుతం మూడు ప్రాజెక్ట్ లు ఉన్నాయి. అయితే 2023లో అనేక పాటలకు సంగీతమందించినా.. విమర్శలు కూడా అలానే ఎదుర్కొన్నారు. క్యాపీ మ్యూజిక్ అంటూ సినీ ప్రియులు తెగ ట్రోల్ చేశారు. ఆ తర్వాత గుంటూరు కారం సినిమాకు తమన్ పేరును మేకర్స్ ఖరారు చేసినప్పుడు.. మహేశ్ అభిమానులు కూడా ఆ డిసెషన్ ను వ్యతిరేకించారు. సోషల్ మీడియా వేదికగా మ్యూజిక్ డైరెక్టర్ ను మార్చేయాలని డిమాండ్ చేశారు. కానీ చిత్రయూనిట్ మాత్రం.. తమన్ కు సపోర్ట్ గా ఉంది. ఇక మ్యూజిక్ ప్రమోషన్స్ లో భాగంగా.. మేకర్స్ పాటలు విడుదల చేశాక కూడా తమన్ ట్రోల్స్ ఎదుర్కొన్నారు. ధమ్ మసాలా సాంగ్ కు ఎలాంటి వ్యతిరేకత రాకపోయినప్పటికీ.. ఓ మై బేబీతో పాటు కుర్చీ మడత పెట్టి పాటలకు తమన్ ను మహేశ్ ఫ్యాన్సే ట్రోల్ చేశారు. మహేశ్–త్రివిక్రమ్ సినిమాకు తగ్గ పాటలు కాదని కామెంట్లు చేశారు. అయితే ఈ విమర్శలపై తమన్.. గుంటూరు కారం ప్రీ రిలీజ్ ఈవెంట్ లో స్పందిస్తారని అంతా అనుకున్నారు. సోషల్ మీడియాతోపాటు ఈవెంట్స్ లో స్పీచ్ లతో అదరగొట్టే తమన్.. సర్ ప్రైజింగ్ గా ఈ ప్రీ రిలీజ్ వేడుకలో సైలెంట్ అయిపోయారు. నేను ఒక ట్వీట్ మాత్రం చేస్తాను. అంతకు మించి ఏం మాట్లాడను అని చెప్పేశారు. దీంతో ఫ్యాన్స్ అంతా ఒక్కసారిగా షాక్ అయ్యారు. సాధారణంగా తమన్ ప్రతీ మూవీ ఈవెంట్ సమయంలో చిత్రయూనిట్ తో తన అనుభవాన్ని పంచుకుంటుంటారు. ప్రతీ నటుడి కోసం చెప్తూ ఆకట్టుకుంటారు.



# వైభవంగా అమీర్‌ఖాన్ కుమార్తె వివాహం

గత కొద్ది రోజులుగా మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ కుమార్తె ఇరా ఖాన్ వివాహ వార్తలు మీడియాలో ప్రధానంగా హైలైట్ అవుతున్నాయి. ఇరా ఖాన్ - నుపుర్ శిఖరేల ప్రీవెడ్డింగ్ వేడుకలు లేక్స్ నగరం ఉదయపూర్ లో ఇటీవల ప్రారంభం కాగా ఎట్టకేలకు ఈ జంటకు పెళ్లయింది. ఉదయపూర్ లో ఈ పెళ్లి వేదిక లైట్నింగ్ కాంతులతో ప్రత్యేక శోభను తెచ్చింది. ఆ ఇద్దరి కలయిక, సన్నిహిత క్షణాలు .. గొప్ప ఉత్సవాల సమ్మేళనం కాగా, రాజస్థాన్ సుందరమైన అందాల మధ్య ఈ జంట పెళ్లయింది. ప్రీవెడ్డింగ్ వేళ ఇరాఖాన్ సంగీత్ వేడుకలో అమీర్ ఖాన్ పాడాడు. అతని ప్రదర్శన హృాదయాలను గెలుచు కుంది. గ్రాండ్ వెడ్డింగ్ సెర్మనీ: ఎ విజన్ ఇన్ వైట్ పేరుతో పెళ్లి వేడుకను సెల బ్రేట్ చేసారు. ముందుగా ముంబైలో రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్న ఈ జంట ఉదయపూర్లో స్నేహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో పెళ్లాడారు. పెళ్లి



రోజున ఇరా తెల్లని లేస్ గౌనులో కనిపించింది. నువుర్ లేత గోధుమరంగు తెలువు రంగు సూట్లో కనిపించాడు. కొత్త జంట చేయి చేయి కలిపి నడుచుకుంటూ వెళుతుండగా, ఈ జంట పైకి తెల్లటి వువ్వులను విసురుతూ అహూతులు అలరించారు. 'రాయల్ సంగీత్ నైట్: స్టార్-స్టడెడ్ ఎఫైర్' పేరుకు తగ్గట్టే సంగీత్ వేడుక రాజరికానికి తక్కువ ఏమీ లేదు. ఇరా ఖాన్ మెరూన్ వెల్వెట్ లెహంగాలో రాకుమారిలా వేదిక వద్దకు ప్రవేశించింది. నువుర్ శిఖరే షార్ప్ పార్టీ సూట్లో అదరగొట్టాడు. అమీర్ ఖాన్ తన రెండవ మాజీ భార్య కిరణ్ రావు , వారి కుమారుడు ఆజాద్తో కలిసి 'ఫూలన్ కా తారోన్ కా' అనే హార్ట్ టచింగ్ పాటను ఇరాకు అంకితమిస్తూ పెళ్లిరోజు నైట్ కి ఆకర్షణను జోడించారు. పెళ్లి వేదికపై హిందుస్థానీ శాస్త్రీయ వాయిద్యాలను వాయిస్తూ తమ ప్రతిభను ప్రదర్శించిన కుటుంబీకులు అతిథులను అలరించారు. - నేషనల్ క్రష్ బ్యూటీ టిప్స్ మెహందీ - పైజామా పార్టీ ఎంతో ఆహ్లాదంగా సాగింది. సంప్రదాయం సరదాల సమ్మేళనంతో తాజ్ లేక్ ప్యాలెస్లో మెహందీ వేడుకతో పెళ్లి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఇరా సాంప్రదాయక తెల్లని వస్త్రధారణలో ప్రకాశవంతంగా కనిపించగా, నువుర్ రిలాక్స్డ పింక్ షర్ట్ ప్యాంట్లో సింపుల్గా కనిపించాడు. వధూవరులు తమ స్నేహితులతో కలిసి డ్యాన్స్ చేస్తూ నవ్వులతో రోజంతా గడిచిపోయింది. తదనంతరం ఉత్సాహభరితమైన పైజామా పార్టీతో అందరూ రిలాక్స్ అయ్యారు. ఈ పార్టీలో నూవూర్ 'లుంగీ డాన్స్' చేయడం ఆసక్తికరం. - లవ్ వుకార్ల పై క్లారిటీ ఇచ్చిన బ్యూటీ కుమార్తె ఇరా ఖాన్ వివాహానికి అమీర్ ఖాన్ పూర్తి మద్దతుగా ఉండటం అమీర్, అతడి మొదటి భార్య రీనా దత్తా, రెండవ మాజీ భార్య కిరణ్ రావుతో కలిసి ఆధునిక కుటుంబ బంధాల సారాంశాన్ని ఈ వేదిక వద్ద ఎలివేట్ చేసారు. జూలై 2021లో కిరణ్ రావుతో అతని వివాహబంధం ముగిసినప్పటికీ ఇద్దరూ తమ కుమారుడు ఆజాద్ కి సహ-తల్లిదండ్రులుగా కొనసాగుతున్నారు. వివాహ వేడుకల్లో చురుకుగా పాల్గొన్నారు. వేడుకల్లో కిరణ్ కీలక పాత్ర పోషించడం, రీనా ఆనందంగా కనిపించగా, ఇరా ఎంతో సంతోషంగా చిల్ అయింది. ప్రశాంత మైన మెహందీ నుండి ఉత్సాహభరితమైన సంగీత్ .. గ్రాండ్ వెడ్డింగ్ వేడుక వరకు ప్రతి సన్నివేశం అందమైన జంట ప్రేమకు, వారి చుట్టూ ఉన్న కుటుంబ బంధాలకు నిదర్శనంగా నిలిచాయి.

# మణిసార్ మిమ్మల్ని ఎన్నిసార్లు అడిగాను






షారుక్ ఖాన్ -మణిరత్నం కాంబినేషన్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆ కలయికలో తెరకెక్కిన ఒకే ఒక్క చిత్రంతో పాన్ షారుక్ ఖాన్ పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. అదే 'దిల్ సే'. ఇద్దరి కాంబినేషన్ లో తెరకె క్కిన 'దిల్ సే' అప్పట్లో ట్రెండ్ సెట్టర్ మూవీ అన్న సంగతి తెలిసిందే. షారుక్ ఖాన్ ఇమేజ్ మొత్తాన్ని మార్చేసిన సినిమా ఇది. బాలీవుడ్ తో పాటు అన్ని భాషల్లోనూ మంచి పేరు తీసుకొచ్చిన చిత్రమది. కానీ ఆ తర్వాత మళ్లీ ఆ సక్సెస్ వుల్ కాంబినేషన్ చేతులు కలిపి సినిమా చేసింది లేదు. గుంటూరు కారం దెబ్బ అదుర్స్ బాలీవుడ్లో షారుక్ ఖాన్ బిజీగా సినిమాలు చేసుకుంటే.. కోలీవుడ్ లో మణిరత్నం తన సినిమాలతో తాను బిజీగా ఉన్నారు. కానీ వాళ్లిద్దరి కాంబినేషన్ లో మరో సినిమా చూడాలన్నది అభిమానుల కోరిక. ఇది ఇప్పటిది కాదు దిల్ సే హిట్ అయిన దగ్గర నుంచి ఇద్దరు కలిసి మరో సినిమా చేస్తే బాగుండని ఎన్నో సార్లు అభిమానులు ఆ ఇద్దర్ని అడిగారు. కానీ అది ఇంతవరకూ సాధ్యపడలేదు. చివరికి షారుక్ ఖాన్ కూడా తన ఇమేజ్ మొత్తాన్ని పక్కనబెట్టి అడుక్కున్నా! సరే మణిరత్నం మాత్రం నో అని డైరెక్ట్ గా చెప్పలేక అలా ఎస్కేప్ అవుతున్నారని ఆయన మాటల్ని బట్టి తెలుస్తోంది. ఓ వేడుకలో మణిరత్నం..షారుక్ ఖాన్ పాల్గొన్నారు. వేదికపై షారుక్ ఖాన్ ఉంటే? మళ్లీ మీ ఇద్దరు సినిమా ఎప్పుడు చేస్తున్నారంటే? సంభాషణలో ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. మణి సర్ మిమ్మల్ని ఎన్నిసార్లు అడుక్కున్నాను.. మళ్లీ నాతో సినిమా చేయమని అడిగాను.. బెగ్గింగ్ చేశాను..ఈ సారి మీరు సినిమా చేస్తే ట్రైన్లో ఏంటి.. ప్లేన్ మీద చయ్యా చయ్యా అని డ్యాన్స్ వేస్తాను అన్నాడు షారుక్. అందుకు మణిరత్నం నవ్వుతూ సమాధానం ఇచ్చారు. 'నేను ప్లెయిన్ కొన్న తరువాత చేస్తా'అని అన్నారు. మరి నేను కొంటే ఓకేనా? అని షారుఖ్ అంటాడు. అందుకు ఒకే అంటారు మణిసార్. సర్ నా సినిమాలు ఎలా ఆడుతున్నాయో తెలుసుగా.. అవి కొనడం పెద్ద విషయం కాదు. గాల్లో డ్యాన్స్ చేస్తా..ప్లేన్ మీద చేస్తా అని షారుఖ్ అంటుంటే.. నిన్ను కిందకు దింపుతాగా అని మణిరత్నం నవ్వేసారు.



# కంగువ చివరి షాట్

రజనీకాంత్, కమల్ హాసన్ తర్వాత కోలీవుడ్లో పాన్ ఇండియా స్టార్ డమ్ కోసం పాకులాడే హీరోల్లో సూర్య ప్రముఖుడు. సమకాలికులు అజిత్, విజయ్, విక్రమ్ లతో పాటు సూర్య రేసులో ఉన్నాడు. కెరీర్ లో సరైన పాన్ ఇండియా హిట్ కొట్టాలని తహతహలాడుతున్న సూర్య అలాంటి ఒక విజయం 'కంగువ'తో సాధ్యమని నమ్ముతున్నాడు. కంగువతో ఉత్తరాది మార్కెట్ ని తన గుప్పిట పట్టడమే అతడి ధ్యేయం. అసాధారణ విజయంతో దేశంలోని పాన్ ఇండియా స్టార్లలో తన పేరును రిజిస్టర్ చేసుకోవాలని తపిస్తున్నాడు. ఆర్ఆర్ఆర్ రికార్డ్ బ్రేక్.. గుంటూరు కారం దెబ్బ అదుర్స్ దీని కోసం స్టూడియో గ్రీన్- యువి క్రియేషన్స్ వంటి సంస్థల అండదండలతో సూర్య తనవంతు ప్రయత్నం చేస్తున్నాడు. సూర్య శివకుమార్, దిశా పటాని, బాబీ డియోల్ ప్రధాన పాత్రల్లో ప్రతిష్టాత్మక చిత్రం 'కంగువ' చిత్రీకరణ శరవేగంగా పూర్తవుతోంది. దరువు శివ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. గత సంవత్సరం ప్రధాన నటుడు సూర్య వుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఈ సినిమాని అధికారిక ప్రచారం మొదలైంది. అనంతరం రిలీజైన పోస్టర్లు టీజర్లు పీరియాడిక్ డ్రామాపై ఆసక్తిని పెంచాయి. తాజాగా సూర్య తన పోర్షన్ షూటింగ్ను పూర్తి చేసాడు. ఈ చిత్రం నుండి సరికొత్త స్టిల్ను షేర్ చేస్తూ దానికి ఆసక్తికర క్యాప్షన్ ఇచ్చాడు. కంగువ కోసం నా చివరి షాట్! మొత్తం యూనిట్ సానుకూలతతో కలిసి పని చేసింది. ఇలాంటి ఒక భారీ సినిమాని పూర్తి చేయడం.. అనేక వాటికి ప్రారంభం..! అన్ని జ్ఞాపకా లను అందించినందుకు ప్రియమైన దర్శకుడు శివకు, చిత్ర బృందానికి ధన్యవాదాలు! కంగువ చాలా పెద్ద చిత్రం.. మీరంతా తెరపై చూసే వరకు వేచి ఉండండి! అని సూర్య రాసారు. షూటింగుల కారణంగా కుటుంబాన్ని మిస్ అయ్యానని సూర్య అన్నారు. సూర్య తాజా పోస్టర్ లో గిరిజన యోధుడిగా కనిపిస్తున్నాడు. అతడి రూపం భీకరంగా కనిపిస్తోంది. చరిత్రకు, ఆధునిక యుగం పోకడలకు లంకె వేసి తెరకెక్కించిన అనేక చిత్రాలలో ఇది ఒకటి.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 12 జనవరి 2024
















సైంధవ

ఫొటోలుః హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED



మలైకా అరోరా